aglasem.com

FOR KARNATAKA CLASS 11 PREPARATION

Karnataka 1st PUC Model Question Paper 2027 for Telugu (Paper 1)

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 11	2027	Sample Paper	Telugu

GOVERNMENT OF KARNATAKA

DEPARTMENT OF SCHOOL EDUCATION (PRE-UNIVERSITY)

6 th CROSS, MALLESHWARAM, BENGALURU-560003

I PUC MODEL QUESTION PAPER-1 2026-27

SUBJECT: TELUGU (05) **TOTAL NO OF QUESTIONS: 51**

TIME: 3 HOURS 00 MINUTES **MAXIMUM MARKS: 80**

సూచన: ఎ విభాగంలోని 1 నుండి 10వ ప్రశ్నల వరకు మొదట వ్రాసిన జవాబును మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును.

ఎ-విభాగము

I.(A) ఈ క్రింది ప్రశ్నలలో సరియైన జవాబును ఎన్నుకొని రాయండి. **10X1=10**

1.ఏకలవ్యుడి తండ్రి

ఎ) ద్రోణుడు బి) అర్జునుడు

సి) భీముడు డి) హిరణ్యధన్వుడు.

2.పోతనగారి ఇతర రచన

ఎ) భోగిని దండకమ్ బి) రామాయణము

సి) రామాయణ విషవృక్షం డి) కన్యాశుల్కం

3.మొల్ల కవయిత్రి కాలం

ఎ) 11వ శతాబ్దం బి) 14వశతాబ్దం

సి) 15 వ శతాబ్దం డి) 16వ శతాబ్దం

4.కుంతి ఇతడి కుమార్తె

ఎ) ద్రోణుడు బి) కుంతిభోజుడు

సి) శ్రీకృష్ణుడు డి) శ్రీ రాముడు

5.వ్యాసమహర్షి తండ్రి పేరు

ఎ) పరాశరుడు బి) శక్తి

సి) వశిష్ఠ మహర్షి డి) నారదుడు

6.శశము అనగా

ఎ) ఏనుగు బి) సింహం

సి) కుందేలు డి) పక్షి

7.విదురుడు ఎవరికి నీతులు చెబుతున్నాడు?

ఎ) ధృతరాష్ట్రుడు బి) సహాదేవుడు

సి) కృపాచార్యుడు డి) దుశ్శాసనుడు

8.బసవేశ్వరుడు ఇలాంటివారు గొప్పవారని బోధించెను.

ఎ) త్రికరణ శుద్ధిగలవారు　　బి)ఆత్మశుద్ధిలేనివారు

సి)అవినీతిగలవారు　　డి)నిజాయితిలేనివారు

9.సూర్యుడి నుండి వేడిని గ్రహించడానికి ఎన్ని రకాల పరికరాలను వాడుతుంటారు?

ఎ) రెండు　　బి) ఐదు

సి) మూడు　　డి) నాలుగు

10.స్వామివివేకానందుని అసలు పేరు.

ఎ) పరమేశ్వర　　బి) ఎకేశ్వర

సి) నందులాల్　　డి) వీరేశ్వర

(B)ఈ క్రింది ఖాళీలను సరియైన పదములతోపూరించండి. **5X1=5**

(అర్జునుడు, దుర్గామాత , బెంగుళూరు నాగరత్నమ్మ , యముడు, భీముడు, అనంతకృష్ణశర్మ,)

11."నిగమశర్మ అక్క" పాఠ్యభాగ రచయిత _____

12.అరణ్యంలో సావిత్రి చుచినది_____

13._____ త్యాగయ్య సమాధిపై ఆలయ నిర్మాణం చేసారు.

14.కన్యక నగలను _____కు అర్పించెను.

15.పార్థుడు అనగా_____

II.ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు జవాబులను రాయండి. **5X1=5**

జాషువా రచనల్లో ఖండ కావ్యాలు ప్రముఖమైనవి.ఖండ కావ్యాలకు అఖండ ఖ్యాతిని తెచ్చినవాడు జాషువా. జాషువా కవితల్లో స్పృశించని కథావస్తువే లేదు. ప్రజా భాషలో రచించిన ఆయన కవితల్లో సామాజికత ప్రతిబింబిస్తుంది.జాషువా మూఢవిశ్వాసాలను ఖండించాడు. పేదరికం సహనాన్ని నేర్పితే, కులతత్వం వల్ల ఎదిరించె లక్షణం అలవడింది. అందుకే జాషువా విశ్వనరుడుగా పేరు గాంచాడు. జాషువా రచనల్లో అధికభాగం సంస్కృత, ఆంగ్ల, హిందీ, కన్నడ, భాషల్లోకి, అనువదించబడ్డాయి. **"సుకవి జీవించు ప్రజల నాలుకల యందు"**అని జాషువా అనుకొన్నట్లుగానే అయన కవిత నిరంతరం ప్రజలనాలుకలపై నర్తిస్తూ ఉంటుంది.

ప్రశ్నలు:

16.జాషువా రచనల్లో ప్రముఖమైన వేవి?

17.జాషువా కవితల్లో ఏది ప్రతిబింబిస్తుంది?

18.జాషువా ఏమని పేరు గాంచాడు ?

19.పేదరికం ఏమి నేర్పుతుంది ?

20.సుకవి ఎక్కడ జీవిస్తాడు ?

III.ఈ క్రింది వానిలో <u>రెండింటిని</u> విడదీసి సంధి పేరు సూత్రమును రాయండి. **2X2=4**

21.అతడెక్కడ

22.ఎన్నటికైన

23.చిట్టెలుక

24.అచ్చోటు

IV. ఈ క్రింది వానిలో <u>రెండింటికి</u> సొంతవాక్యాలు రాయండి. **2X2=4**

25.చేదోడు వాదోడు

26.ఉడతాభక్తి

27.నడుము బిగించు

28.గగనకుసుమం

బి-విభాగము

V.ఈ క్రింది వానిలో <u>మూడింటికి</u> సందర్భసహిత వాఖ్యలు రాయండి **3X3=9**

29.పట్టమేలే రాజు అయితే రాజునేలే దైవముండడో

౩౦.దొరకని వస్తువుల కోసం బాధపడకూడదు.

31."వంతు ని పాలంబడియే".

32.సీ ! ' ఏమిరాయిది' ?

33.అయితే ఆ డబ్బును దేవుడే కాపాడుకుంటాడు.

VI. ఈ క్రింది పద్యాలలో <u>ఒకదానిని</u> పాదభంగము లేకుండా పూరించండి. **1X3=3**

34.లవొక్కింతయు లేదు.....సంరక్షింపు భద్రాత్మకా !

35.జనకుని భంగి .....జాటి చెప్పుమా !

VII.ఈ క్రింది పద్యాలలో <u>ఒకదానికి</u> భావం రాయండి. **1X3=3**

36. అది రమణీయ పుష్పవన – మావనమందొక మేడ – మేడపై
నదియొక మారఱుమూలగది – అ గది తల్పులుతీసి మెల్లగా
పదునైదేండ్ల యీడుగల బాలిక – పోలిక రాచపిల్ల-జం
కొదవెడి కాళ్ళతోడ దిగుచున్నది క్రిందకు మెట్లమీదుగన్ !

37. ప్రాంశుడు నీలనీరదసవర్ణ శరీరుడు వైదికుండు వి
ష్ణ్వంశభవుండు కృష్ణహరిణాజినవస్త్రుడు వీడు భారతీ
వంశవివర్ధనుండగు దవశ్చరణప్రవణుండగున్ దుషా
రాంశముఖి ! త్వదీయహృదయప్రియకారిచరిత్రు డయ్యెడున్.

VIII. ఈ క్రిందివానిలో అలంకారమును వివరించండి. **1X3=3**

38.ఆమె ముఖము చంద్ర బింబము వలే అందముగా నున్నది.

విభాగము-సి

IX.ఈ క్రిందివానిలో <u>నాల్గింటికి</u> మాత్రమే సమాధానములను రాయండి. **4X4=16**

39.ఏకలవ్యుడు కౌరవ పాండవులకు తనను గూర్చి ఏమని తెల్పాడు?

40.హంపీ క్షేత్రాన్ని గూర్చి వివరించండి.

41.గోదావరి పరవళ్ళను కవి ఏ విధంగా వర్ణించాడు?

42.కుందేలు తన ప్రాణమును కాపాడుటకై పన్నిన ఉపాయమేమి?

43.బసవేశ్వరుని బాల్యజీవితం ఎట్లుండెను ?

44.సావిత్రి గొప్పదనాన్ని తెలియజేయండి .

X.ఈక్రింది పద్యపాదమును గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి: **1X4=4**

45.తమ్ముని గూడి పుణ్యగుణ ధాముడు రాముడు వచ్చి మాల్యవం

XI.క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి. **1X4=4**

46.సెలవు మంజూరు కోసం కళాశాల అధ్యక్షునకు లేఖ.

47.ఉద్యోగానికి దరఖాస్తు చేస్తూ జిల్లా విద్యాధికారికి లేఖ.

డి -విభాగము

XII.క్రింది వానిలో ఒకదానికి మాత్రమే సమాధానమును రాయండి. **1X5=5**

48.కెంపేగౌడ బాల్యవిశేషములను తెల్పండి.

49.కెంపేగౌడ నిర్బంధమునకు కారణములను తెల్పుము.

XIII. క్రింది వానిలో ఒకదానికి మాత్రమే సమాధానమును రాయండి. **1X5=5**

50.అవినీతి నిర్మూలన

51.పరిశుభ్రత – పచ్చదనం.

*****ముగింపు*****